


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి




## వనపర్తి జిల్లాలో యూరియాతో పాటు ఇతర

# ఎరువులకు ఎలాంటి లోటు లేదు

- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి యూరియా పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాలో యూరియాకు గాని ఇతర ఎరువులకు గాని ఎలాంటి లోటు లేదని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి ఆయా జిల్లాల్లో పంటల సాగు, యూరియా లభ్యత పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి ముందస్తు వర్షాలు పడటం ఆగస్టులో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు అన్ని రకాల పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం కలిగిందని ఈ నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యూరియా విషయానికొస్తే భారతదేశానికి ఇతర దేశాల నుంచి రావాల్సిన యూరియా సకాలంలో రావడంలేదని అయినప్పటికిని తెలంగాణ రాష్ట్రంలో నిలువ ఉన్నటువంటి యూరియాను ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు లేకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. రైతులకు అవసరమైనటువంటి పంట పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద సకాలంలో ఇవ్వడం జరిగిందని అదేవిధంగా రుణాలు అందించడం, విస్తారంగా వర్షాలు కురుస్తుండటం వంటి అనేక అంశాలు సానుకూలంగా ఉన్నాయని, యూరియా విషయంలో రైతులు ఇబ్బంది పడడానికి వీలులేదని తెలియజేశారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఎరువులు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు ఏ మండలంలో రైతులకు యూరియా అవసరం ఉందో అట్టి మండలానికి వెంటనే యూరియా పంపించి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ యూరియా ఇండస్ట్రీలకు గాని ఇతర రాష్ట్రాలకు గానీ పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలు, సొసైటీ వద్ద ఉన్న నిల్వలు తనిఖీ చేస్తూ ఉండాలని, వరుసగా అత్యధికంగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలు తెలుసుకొని అనుమానం వస్తే సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. సాధారణ యూరియా కు బదులుగా నానో యూరియా, నానో ఎరువుల వాడకం వల్ల కూడా రైతులకు అధిక దిగుబడి వస్తుందని అందువల్ల నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ పంటకు 16780 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా ఆగస్టు మాసం వరకు 10,209 మెట్రిక్ టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం వనపర్తి జిల్లాకు 19 మెట్రిక్ టన్నుల యూరియా

మిగతా 2లో

# బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు, ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరం పద్మావతి కాలనీ, గ్రీన్‌బెల్ట్‌లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు తొలి బహుజన రాజు అని ఆయన చెప్పారు. పాపన్న గౌడ్ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా ఉండేలా ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో శంకుస్థాపన చేసుకుంటున్నామని, తెలంగాణ లో ప్రతి గ్రామ గ్రామాన ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసి ఆయన చరిత్ర భవిష్యత్ సమాజానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజె బెనహార్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ ఇందిర, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసరి సముద్రం చెరువు అలుగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువును, సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నదిప్రవాహాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చెరువు తూము, అలుగు పరిశీలించిన కలెక్టర్ ముంపు ప్రాంతాల వద్ద 24/7 సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎండబెట్ల గ్రామం నుండి నాగర్‌కర్నూల్ పట్టణానికి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులు, జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఏటువంటి ఇబ్బందులు తలెత్తితే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ కోరారు. మత్స్యకారులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిమట్టాన్ని ప్రతిరోజూ పరిశీలించి నివేదిక ఇవ్వాలని నీటిపారుదల శాఖ అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు తమ సూచనలు జారీ చేశారు. సిర్సవాడ, మాదారం ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీవానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండా చూస్తున్నామన్నారు. ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.




## ఎరువులకు ఎలాంటి లోటు లేదు

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించడం జరిగిందని నేటి వరకు జిల్లాలో 12845 మెట్రిక్ టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 2538 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఇందులో అత్యధికంగా డీలర్ల వద్ద 1526 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. యురియతో పాటు ఇతర క్యాంప్లెక్స్ ఎరువులు, డి. ఎ .పి తదితర ఎరువులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. యూరియా తో పాటు ఫర్టిలైజర్ కొనాలని ఎవరైనా డీలర్లు రైతుకు వత్తిడి చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి జిల్లాలో యూరియా సమస్యలపై వెంటనే స్పందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎరువుల విషయంలో ఏమైనా సమస్యలు వస్తే 8977756114 మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రెడ్డి నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదులు కంట్రోల్ రూమ్ కి అందలేదని తెలిపారు. రానున్న మూడు నాలుగు రోజుల్లో జిల్లాకు మరో 1500 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతుంది కాబట్టి జిల్లాలో ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఎ.డి. ఎ లు, మార్కెటి శాఖ అధికారి, కో ఆపరేటివ్ అధికారి తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## ఆర్మీ అగ్నిపథ్ రాత పరీక్షలో అర్హత సాధించి ఎంపికైన యువకులకు నగదు అందజేత




**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండల కేంద్రం నుండి ఆర్మీ అగ్నిపథ్ రాత పరీక్షలో అర్హత సాధించి శారీరక దృఢ పరీక్షలకు ఎంపికైన గొడుగు యువరాజు, వాకిటి రాకేష్, వాకిటి శరత్, సూర చందు మరియు పర్తిపురం కార్తీక్ అనే 5 గురు అభ్యర్థులకు ప్రోత్సాహం గా మరియు తదుపరి ఎంపికలో అయ్యే ఖర్చు నిమిత్తం ఒక్కొక్కరికి 3000 రూపాయల నగదు చొప్పున కీ.శే.అయ్యపురెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు పెద్దమందడి ఎస్.ఐ శివ కుమార్ చేతుల మీదగా అందిచడం జరిగింది.ఈ నగదును బూట్లు మరియు సాధన కు వినియోగించుకొని ఉద్యోగం సాధించి విజయవంతం కావాలని ఎస్.ఐ కోరారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపుతప్పితే ప్రవాహంలోకే



**కోడేరు ,మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో గల పసుపుల వాగు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. సోమవారం కొందరు వాగు అవతలికి దాటేందుకు మిషన్ భగీరథ పైపులపై ప్రాణాలకు తెగించి సైతం నడుచుకుంటూ వెళుతున్నారు. దీంతో చూసిన కొందరు అదుపు తప్పితే ప్రవాహంలో కే అంటూ విమర్శిస్తున్నారు. అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదంటే వాగు దగ్గర కంచె ఏర్పాటు చేసి వాగు ప్రవా హం తగ్గేవరకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ స్థాయి కరాటేలో గద్వాల విద్యార్థుల ప్రతిభ

### - అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** యమగుచి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇండో – నేపాల్ కరాటే ఛాంపియన్షిప్ – 2025 జాతీయ స్థాయి పోటీలు ఆదివారం హైదరాబాదులోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరోలు సుమన్ తల్వార్, ఇంద్రసేన లు, యమగుచ్చి కరాటే వ్యవస్థాపకులు ఆర్. కే.కృష్ణ మాస్టర్ లు హాజరై ప్రారంభించారు. ఈ పోటీల్లో జోగులాంబ గద్వాల జిల్లా నుండి గద్వాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనపరిచారు.ఈ పోటీల్లో అరవింద్, శరత్ గోల్డ్ మెడల్స్ సాధించగా బొల్లెదుల చార్విక్, అభి లు సిల్వర్ మెడల్స్, బొల్లెదుల వేద జనని బ్రౌంజ్ మెడల్ సాధించారు. విజేతలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. యమగుచి కరాటేకు అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, నాయకులు కురుమన్న, సుదర్శన్, రామాంజినేయులు, మాస్టర్లు శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పల్లమర్రి గ్రామంలో రూ 45 కోట్లతో ఐటిఐ ఏటిసి మంజూరు

- ఇచ్చిన మాట తప్పని నాయకుడు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్
- దేవరకద్ర నియోజకవర్గానికి ఐటీఐ (ఏటీసీ) మంజూరు చేస్తూ
- ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గానికి ఐటీఐ (ఏటీసీని) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఇచ్చిన మాట మేరకు విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ.. ప్రపంచస్థాయి టెక్నాలజీతో ప్రారంభమవుతున్న ఏటీసీని దేవరకద్ర నియోజకవర్గానికి మంజూరు చేయించిన అలుపెరుగని నాయకుడు, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీకి అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలకు ఏఐ టెక్నాలజీ జోడించి అధునాతన సాంకేతికతతో ఏటీసీ ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్)లుగా అప్గ్రేడ్ చేసింది. ఈ సందర్భంగా సోమవారం దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం పల్లమరి వద్ద 45 కోట్ల రూపాయలతో ఏటీసీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) రాష్ట్ర అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తేనున్నాయని అన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు టెక్నాలజీ పూర్తిగా మారిపోయిందని.. అన్ని రంగాల్లోనూ మార్పులు వచ్చాయని.. ఇప్పుడున్న పారిశ్రామిక అవసరాలకు తగ్గ పరిజ్ఞానాలను, ఏఐ టెక్నాలజీని యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఆ లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను ఏటీసీ లుగా అప్గ్రేడ్ చేసిందని వెల్లడించారు.

## నూతన జాతీయ విద్యా విధానంతో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

- ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి
- తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి




**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతుందని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు చేపట్టిన ధర్నాలు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఐసిడిఎస్ తో పాటు విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందని ఆరోపించారు. ప్రమాదకరమైన విధానాలను వ్యతిరేకించాల్సిన రాష్ట్రరాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్ర ప్రభుత్వం సిఫార్సులను అమలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడుతున్న ఐసిడిఎస్ వ్యవస్థను నీరుగార్చడం అత్యంత దుర్మార్గకరమని విమర్శించారు.ప్రీ ప్రైమరీ పిఎం శ్రీ విద్యను విద్యాశాఖ కు అప్పగించడం సరైనది కాదని, ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలన్నారు. ప్రీప్రైమరీ విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కి ఇవ్వాలని, వాలంటీర్లకిచ్చే అదనపు వేతనం అంగన్వాడీ టీచర్లకివ్వాలని, అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ విజయేంద్ర బోయకి అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు దీప్ల నాయక్, నల్లవెల్లి కురుమూర్తి, చెల్లె గోపాల్,ఖమర్ అలీ, సత్తయ్య, యూనియన్ నాయకులు గౌసియా బేగం, సరోజ, కమల, నవిత, రాజేశ్వరి, కవిత ,పద్మ ,స్వాతి, సుజాత, భారతి, లీలావతి ,నర్మదా, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహ శంకుస్థాపన

- సీఎం రేవంత్‌కు గౌడ సంఘం కృతజ్ఞతలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ శంకుస్థాపనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నిర్వహించడంపై గౌడ సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, "బహుజన యోధుడు సర్వాయి పాపన్న మొఘులు లతో పోరాడి సామాన్య ప్రజలకు ధైర్యం నింపిన వీరుడు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచినట్లుగా జనగాం జిల్లాను "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జిల్లా"గా ప్రకటించాలని మరోసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పాపన్న గౌడ్ స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేసి, ఆయన చరిత్రను పాఠశాల పాఠ్యపుస్తకాలలో పొందుపరిచి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. అంతేకాక ఆయన జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ సెలవులుగా ప్రకటించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## అరాచకాలను తుదముట్టించిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

- చిన్నారేవల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్



**బాలానగర్ మేజర్‌న్యూస్:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి ఉత్సవాలు బాలానగర్ మండలంలోని చిన్నరేవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఒక బహుజన వీరుడిగాథ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర అందరికీ ఆదర్శం అని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్దంలోనే గొంతెత్తి నినదించడమే కాదు.. పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఎందరో మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం అనడంలో ఎలాంటి సందేహం లేదని, భావితరాలకు పోరాట స్ఫూర్తినిచ్చే వారి జీవితాలు చరిత్ర పుటల్లో ఘన కీర్తిని సొంతం చేసుకున్నాయని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం

- కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రం టిటిడి గుట్ట సమీపంలోని కూరగాయల మార్కెట్, రైతు బజార్‌లోని చిరువ్యాపారుల సమస్యలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పరిష్కరిస్తానని నగరపాలక కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మార్కెట్ యార్డు చిరు వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షుడు చందు, క్రాంతి కుమార్, తదితరులు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సంధర్భంగా కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మొదటి ప్రాధాన్యతగా చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తూ, మంచినీటి సౌకర్యం కల్పించి, దశలవారీగా తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఉబేర్, మొగలయ్య, అబ్దుల్ అజీజ్, మహేష్ పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల గ్రామ కమిటీ ఎన్నిక



**కోడేరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్లో ముంపుకుగురైన రైతుల భూములకు కొంతమందికి నేటికీ నష్టపరిహారం డబ్బులు రాకపోవడంతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బాధిత రైతులు సమావేశమై నిర్వాసితుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. భూ నిర్వాసితుల గ్రామ కార్యదర్శిగా శేఖర్ అధ్యక్షులుగా రాజు 12 మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సంఘం ముఖ్య సలహాదారుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహను ఎన్నుకున్నారు. రిజర్వాయర్ లో ముంపుకు గురైన భూముల నష్టపరిహారం డబ్బులు వచ్చేంతవరకు కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనతోపాటు అధికారులతో సంప్రదింపులు నిర్వహిస్తామని, భూముల నష్టపరిహారం డబ్బులు వచ్చేంతవరకు బాధితుల తరపున పోరాటం చేస్తామని వారు తెలిపారు.

## ప్రజా భవన్ కాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ నాయకులు దాడికి ప్రయత్నించడాని తీవ్రంగా ఖండిస్తున్నాం


**గోపాలపేట మేజర్‌న్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి క్యాంపు కార్యాలయం లో ఉన్నకాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ నాయకులు దాడికి ప్రయత్నించడాన్ని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు సోషల్ మీడియాలో టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తుంటే అదే సోషల్ మీడియా వేదికగా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబాటి రమేష్ ప్రచారం చేస్తే అతనిపై దాడి చేయించడం కోసం ప్రజా భవన్ కార్యాలయానికి టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను పంపడం ఎంతవరకు సమంజసమని అన్నారు సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఎమ్మెల్యే మెగా రెడ్డి పై మీరు పెట్టే పోస్ట్ లకు మేము ఏ రకంగా సమాధానం ఇవ్వవచ్చో అది మీరు గుర్తించుకోవాలని అన్నారు వ్యక్తిగత ఆలోచించండి ఎవరు చేసినా తప్పే కానీ చిన్నారెడ్డి పైన పరుష పదజాలంతో మాట్లాడి భౌతిక దాడి చేసింది గుర్తు రావడం లేదా అని ప్రశ్నించారు.

## నదీ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కృష్ణ మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని కృష్ణ నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహశీల్దార్ శ్రీనివాస్ హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని పుష్కర ఘాట్‌వద్ద తహశీల్దార్ శ్రీనివాస్ ,రెవెన్యూ సిబ్బందితో కలిసి నది ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎగువ ఉన్న నారాయణ పూర్, ఆల్మట్టి ప్రాజెక్టుల ద్వారా దిగువ కృష్ణ నదికి నీటిని విడుదల చేయడంతో నది తీరా ప్రాంతాల ప్రజలు ఎవ్వరు కూడా నది వైపు వెళ్లకూడదని,పుట్టిల ద్వారా నదిలో ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడవద్దన్నారు. నది పక్కన పొలాల్లో ఉన్న విద్యుత్ మోటర్లను ఒడ్డు బయటకు తెచ్చుకోవాలని, పశువుల కాపర్లు పశువులు, మేకలు, గొర్రెలలను నది వైపు తీసుకువెళ్ళవదని, పలు సూచనలు సలహాలు తహశీల్దార్ సూచించారు. ముఖ్యంగా యువతి యువకులు సరదా కోసం ఈత ,సెల్ఫీలు, వీడియోలు, రీల్స్, ఫోటోలంటూ నది వద్దకు వెళ్లవద్దన్ని తహశీల్దార్ హెచ్చరించారు. ప్రజలకు ఎమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని తహశీల్దార్ సూచించారు. తహశీల్దార్ వెంట సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

## ఈ రోడ్డులో.. ప్రయాణం ఎలా?



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** తిమ్మాయపల్లి గ్రామం నుంచి పోమాల్ తారు రోడ్డు వరకు వెళ్లే అంతర్గత మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలమయంగా మా రింది. రోడ్డు కోతకు గురికావడంతో పాటు గుంతలు పడి నీరు నిలిచి రాకపో కలకు ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఈమట్టి రోడ్డుకు మరమ్మ తులు చేపట్టాలని తిమ్మాయపల్లి ప్రజలు కోరుతున్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి

### - తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలోనే నిర్వహించాలని, విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కి ఇవ్వాలని కోరుతూ సోమవారం కల్వకుర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కల్వకుర్తి కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎంపీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధాన చట్టాన్ని తెచ్చిందన్నారు, ఈ చట్టానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పద్ధతిలో నీప్ ను అమలు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గ%శీ% అన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయమని నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు, ప్రీప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోని నిర్వహించాలని విద్యాబోధన బాధ్యతను కూడా అంగన్వాడి టీచర్స్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ చట్టాలను రద్దు చేసుకోకపతే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ ధర్నాకు ఉమ్మడి జిల్లా బ్యూటీ పుమాజీ జిల్లా అధ్యక్షులు ఏపీ మల్లయ్య పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ, ఉపాధ్యక్షురాలు శోభావతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, పి.నరసింహ అలివేలు, స్వప్న, శివలీల, మల్లమ్మ, లక్ష్మీదేవి, సాహిద, తదితరులు ఉన్నారు.

# అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆధునిక వృత్తి విద్యాకోర్సులు

- స్పాట్ అడ్మిషన్లు
- టాటా కన్సల్టెన్సీ ద్వారా ఖచ్చితమైన ప్లేస్మెంట్
- 10వ తరగతి, ఇంటర్, బి.టెక్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఎ.టి.సి గోడ పత్రికను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ రమేశ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలోని ఐ.టి.ఐ కళాశాలలో ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను ఆగస్టు 28 వరకు అవకాశం కలదు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని అన్ని ధ్రువపత్రాలతో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట ప్రాంతంలో ఐ.టి.ఐ కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ చేయకున్నా నేరుగా కళాశాలకు వెళ్ళి దరఖాస్తు చేసుకొని సీటు పొందవచ్చు అన్నారు. నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (34 సీట్లు), బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (5 సీట్లు) ఇంజనీరింగ్ డిజైన్ (10 సీట్లు) అడ్వాన్స్ సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ (1 సీట్లు) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(8 సీట్లు) ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు ఐ.టి.ఐకి సంబంధించి డ్రాఫ్ట్ మెన్ సివిల్ 9 ఖాళీలు, కంప్యూటర్ ఆపరేటర్ 29 సీట్లు ఖాళీ ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లేదా ఇంటర్మీడియర్, బి.టెక్ చేసిన విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకొని సీట్లు పొందవచ్చు అన్నారు. కోర్సు పూర్తి అయిన తర్వాత టాటా కన్సల్టెన్సీ వారు ప్రాంగణ నియామకాలు చేసుకుంటారని అందువల్ల వనపర్తి జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అమ్మవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు తో పాటు జిల్లా లేబర్ ఆఫీసర్ బి. వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జానీ పాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో కాలనీకి ప్రత్యామ్నాయ రోడ్డు సౌకర్యం

### - కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురు స్తున్న వర్షాలకు పేట కొండా రెడ్డి పల్లి చెరువు అలుగు పారడంతో చెరువు క్రింద ఉన్న కాల్వలు నిండుగా పారుతుండడంతో పట్టణం లోని 9 వార్డ్ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ప్రతిభ కాలేజీ బ్యాక్ సైడ్ కాలనీలో ఉన్న రహదారి మూసుకొని పోయి బ్రిడ్జి పై నుండి వర్షం నీరు ప్రమాదకరంగా పారడంతో కాలనీ వాసులకు నిన్నటి నుండి రాకపోకలు నిలిచి పోయాయి. ఈ విషయం కాలనీ వాసులు ఫోన్ ద్వారా నారాయణపేట ఎమ్మె ల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాడంతో వారి సూచన మేరకు సోమవారం ఉదయం హుటాహుటిన జిల్లా నీటి పారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యే వ్యక్తిగత పిఏ చిట్టెం మాధవరెడ్డి సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్, వెంకు గౌడ్ మున్సిపల్ అధికారులు మేనేజర్ ఎండి అజీమ్,శనిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు తదితరులు కలిసి కాలనీలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాన్ని పరిశీలించారు.కాలనీ వాసుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులకు రాకపోకలు కొనసాగించడానికి ప్రత్యాయంగా ఎస్సీ కాలనీ ద్వారా రోడ్డు యుద్ధప్రతిపదికన జెసిబితో చదును చేసి మట్టి వేయించి రోడ్డు పనులను చేపట్టారు.వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాటు చేస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. బ్రిడ్జి పైనుండి నీరు పారడంతో ప్రజలు అటువైపు వెళ్లకుండా బ్యారేకేడ్లు ఏర్పాటు చేశారు.నారాయణపేట మున్సిపాలిటీ కి వచ్చిన 15 కోట్ల టి యు ఎఫ్ ఐ డి డినిధులతో బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ఎక్కువగా బయట తిరోగొద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కాటవరంలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం గ్రామస్తులు నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లింగాలలో బోనమెత్తిన మహిళలు



**లింగాల, మేజర్‌న్యూస్:** గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల కేంద్రమైన లింగాలలో బోనమెత్తిన మహిళలు సోమవారం పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి బోనాల పండగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో మహిళలు ఇంటికో బోసం తీశారు. మహిళలు, యువతులు అందంగా అలంకరించిన బోనాల కుండలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జమటిక నాధులు, డప్పు చప్పుళ్ల మధ్య, పోతురాజుల విన్యాసాలు నడుమ శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు, యువకుల కోలాటాలు, భక్తి గీతాల మధ్య ప్రధాన వీధుల గుండా సాగిన బోనాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని భక్తులు పోచమ్మ అమ్మవారిని వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

## శుభ్రత - పరిశుభ్రత

### - ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాలతో అప్రమత్తం



**కోడేరు, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ విద్య కమిషనర్ సూచనల మేరకు సోమవారం కోడేరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఒకటవ ఫ్లోర్ పై (పై అంతస్తు మిద్దెపై) గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నీళ్లు, గడ్డి, పిచ్చిమొక్కలను శుభ్రం చేయడం జరిగింది. అలా చేయడం వలన పై అంతస్తులో నీళ్ళు నిలువకుండా పైపుల ద్వారా సాఫీగా వెళ్లిపోవడానికి మార్గం సుగమం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మరియు విద్యార్థులు శ్రమదానంలో పాల్గొన్నారని ప్రిన్సిపల్ భగవేని నరసింహులు తెలిపారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కోయిల కొండ :** మండలం లోని ఆచార్య పూర్ గ్రామ సమీపాన ఉన్న వీరభద్ర స్వామి ఆలయంలో ఆఖరి సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ పూజారులు తమ్మలి వీరన్న. విజయ్ కుమార్. రాజేశ్వర్లు తెలిపారు. ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక అలంకారణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈనెల అమావాస్య రోజున దీపం శాంతి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# జిల్లాలోని 108 వాహనాలు ఆకస్మిక తనిఖీ

### - అంబులెన్సులు సకాలంలో సంఘటన స్థలానికి చేరుకోవాలి
### - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్

**నాగర్కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 108 వాహనాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా లోని కొల్లాపూర్ , తెలకపల్లి కిసంబంధించిన అంబులెన్స్ లను వాహనాలలో ఉండేటువంటి అన్ని అత్యవసర పరికరాలను వాటి యొక్క పనితీరును పరిశీలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉండేటువంటి అన్ని 108 అంబులెన్సులు 24/7 అందుబాటులో ఉంటూ సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత బాధితులను ప్రథమ చికిత్స అందిస్తూ తక్షణమే హాస్పిటల్ కి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అన్ని అంబులెన్సు ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ అధికారులు శ్రీనివాస్, మల్లికార్జున్, లక్ష్మణ్ అదేవిధంగా 108 ఉమ్మడి



మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్, నాగర్ కర్నూల్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ , 108 వాహన సిబ్బంది కురుమూర్తి, మధు, శ్రీకాంత్ , నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రంలో ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేల కార్యక్రమం





**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలకేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ధన్వాడలో గాయత్రి మండల విద్యాధికారిని ధన్వాడ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ప్రాథమికున్నత పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తెలుగు ఇంగ్లీష్ గణితము మరియు ఈవీఎస్ సబ్జెక్టులపై ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి శంకరయ్య, నరసింహచారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య ఎల్ఎఫ్ఎల్ మల్లికార్జున్ రాజేశ్వర్ రామకృష్ణ రమేష్, రాఘవేందర్ నాయుడు కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ వెంకట రాములు సి ఆర్‌పిలో నారాయణ సలీం శ్వేత శృతి ఆంజనేయులు రాములు భాను ప్రకాష్ చెన్నమ్మ లక్ష్మణ్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎన్నారై ఫోరం ఆధ్వర్యంలో ఉప్పునుంతల పాఠశాలలకు 117 చెస్ బోర్డుల పంపిణీ

### - పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలమూరు ఎన్నారై ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి, వారిని సమగ్రంగా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు పాలమూరు ఎన్నారై ఫోరం చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 32 పాఠశాలలకు 117 చెస్ బోర్డులు పంపిణీ చేయబడ్డాయి. కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, పాలమూరు ఎన్నారై ఫోరం సభ్యులు మాధవరం కరుణాకర్, చెల్ల శేఖర్, రవి ప్రకాష్, రమేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి,



అచ్చంపేట వ్యవసాయ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ లక్ష్మయ్య, సింగల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీను,పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నీల శ్రీధర్, ఇతర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంన కొత్తకోటలో శ్రీ కృష్ణ భగవానుడు ఊరు ఊరేగింపు

**కొత్తకోట రూరల్ మేజర్ మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట కమిటీ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు కొత్తకోటలో రాఘవేంద్ర స్వామి గుడి వద్ద వేదిక నిర్మించి, కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 3 వ రోజు ఆగస్టు 18న సోమవారం రోజున శ్రీకృష్ణ ప్రతిమ కృష్ణుడు కొలువు ప్రాంతం రాఘవేంద్ర స్వామి గుడి దగ్గర నుండి రాఘవేంద్ర కాలనీ వీధులు మొత్తం జరగడం జరిగింది. తిరిగి శ్రీకృష్ణుడు కొలువు వరకు ఊరేగింపు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పట్టణపుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో





గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు. నేటి ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-కొత్తకోట కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పురుషోత్తం ,మాసన్న, వేణుగోపాల్, బాలకృష్ణ,శివ,తిరుమల ,కె భాస్కర్ రెడ్డి ముజాఫర్ ఖాన్, జహంగీర్, అనిత శాంతశైలజ జ్యోతి శంకరమ్మ ,జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వానమ్మ కనుకరించమ్మ



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం ఒక చెట్టు వాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో వనపర్తి ఆత్మకూరు రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయి. వర్షాలు పడడంతో పైనుండి వాగులు పొంగిపొర్లి సరళా సాగర్ ప్రాజెక్టుకు వరద నీరు ఎక్కువ రావడంతో దీనికి తోడుగా శంకర సముద్రం నుండి వరద నీటిని దిగువకు వదలడం వదలడంతో ఎమర్జెన్సీని తలపిస్తున్న ఈ కాజువే ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఐదు రోజుల నుండి స్కూలు వెళ్లే విద్యార్థులు స్కూల్ బస్సులు ఆగిపోయాయి.ఆత్మకూరు వెళ్లాలంటే రామన్ పాడు బ్రిడ్జి పైన చాలా రిస్క్ తో కూడుకున్న పని అలాగే చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే మదనాపురం రైల్వే గేటు పై ప్రజలు స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు వెళ్లాల్సి వస్తుంది. గత పది సంవత్సరాల నుండి పదిమంది వరకు ఈ వంతెన ప్రాణాలు తీసుకుంది. వర్షాకాలం రాకముందే 20% పనులు పూర్తి చేసి ఉంటే ఈరోజు ప్రజలకు ఈ ఇబ్బందులు ఉండేవికాదు అని ప్రయాణికులు అంటున్నారు. అధికారులు ఇకనైనా తొందరగా ఊకచెట్టు వాగు వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## రోడ్డుపైన చెట్లు రాకపోకల ఇబ్బందులు



**గోపాలపేట మేజర్ న్యూస్:** ఆదివారం రోజు ఎడతెరిపిలేని వర్షంతో గోపాల్పేట బుద్ధారం గ్రామాల మధ్య చెట్లు విరిగి వాహనాలు రాకపో గాలకు ఇబ్బందులకు గురి అయ్యారు దీంతో సోమవారం ఎస్ఐ నరేష్ కుమార్ తాసిల్దార్ పాండు నాయక దృష్టికి రావడంతోసంఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది తో ఎస్సై నరేష్ కుమార్ వెళ్లి జెసిబి సహాయంతో విరిగిన చెట్లను తొలగించి వాహనాల రాకపోకలను ఇబ్బందులు కాకుండా చూశారు అంతేగాక గత రెండు రోజుల కురుస్తున్న వర్షానికి గోపాల్పేట గ్రామంలో అక్కడక్కడ చెట్లు విరిగి పడ్డాయి.

## అలుగు పారిన అపిరెడ్డిపల్లి చెరువు...రైతుల ఆనందం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అపిరెడ్డిపల్లి గ్రామ చెరువు కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సోమవారం అలుగు పారింది.చెరువు అలుగు పారాడంతో గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.చెరువు అలుగు పారదంతో భూగర్భ జలాలు పెరిగి రెండు పంటలకు సాగునీరు అందుతుందనీ హర్షం వెలిబుచ్చారు.

## భవాని మాత ఆలయంలో శ్రావణమాస దైవ యజ్ఞం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని భవాని మందిరంలో శ్రావణమాస పర్వ దినం సందర్భంగా సోమవారం ఉదయం 10:00 గంటలకు దైవ యజ్ఞం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఘనంగా నిర్వహించామని ఎస్.ఎస్.కే సమాజ్ అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి తెలిపారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య హెూమం, పూర్ణాహుతులు నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహామం గళ హారతి నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దైవ యజ్ఞాన్ని విజయవంతం చేశారు. సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ తరపున అధ్యక్షులు అశోక్ కుమార్ చౌదరి, అధ్యక్షురాలు రాధా చంద్ర ప్రకాష్ చౌదరి, కమిటీ సభ్యులు పాల్గొన్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఫోటోగ్రాఫర్ల దినోత్సవం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి రాక



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నేడు ఫోటోగ్రాఫర్ల దినోత్స వం సందర్భంగా స్థానిక మం డల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఫోటో గ్రాఫర్ల దినోత్సవ వేడుకలు మరియు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ యొక్క కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారని ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షులు ఎండి కుతుబోదీన్ మరియు ఫోటోగ్రాఫర్లు తెలియజేశారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి

### - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగర వేయాలని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమ్మేళన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ లతోపాటు ఎంపిటిసి జెడ్పిటిసి స్థానాలను బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గెలుచుకోవాలని ఆయన సూచించారు. గత అసెంబ్లీఎన్నికల్లో అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు 420 కల్లబొల్లి హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులను చీత్కరించుకుంటున్నారని తిరిగి కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో నిరంతరాయంగా 24 గంటల కరెంటు సాగునీరు తాగునీరు అందిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు రైతు బీమా పథకాలను ప్రవేశపెట్టి రైతులను ఆదుకున్నట్లు తెలిపారు. వీటితోపాటు పింఛన్లు కళ్యాణ లక్ష్మి అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచి నిరుపేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుందనీ అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే పార్టీ మారినాఎవరు కూడా అధైర్య పడొద్దు అన్నారు.అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటానన్నారు. కార్యకర్తలు నాయకులు వచ్చే ఎన్నికల్లో పార్టీకి నిస్వార్ధంగా పనిచేయాలన్నారు. పార్టీకి కట్టుబడి పని చేసిన వారిని పార్టీ గుర్తించి గుండెల్లో పెట్టుకుంటుందనీ అన్నారు. రెండు సంవత్సరాలు కష్టపడి పార్టీకి పనిచేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోకల మనోహర్ తులసి రామ్ నరసింహ గౌడ్ పర్వతాలు గణేష్ రావు నరేందర్ రావు నారాయణ రావు రాజేందర్ రెడ్డి నరసింహారెడ్డి పుల్లయ్య యాదవ్ ఆంజనేయులు వెంకటేశ్వరరావు అంకు సురేందర్ ఎలా గౌడ్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# మిరాసిపల్లి గ్రామంలో శ్రీ ఘనంగా కృష్ణజన్మాష్టమి వేడుకలు



**కొత్తకోట రూరల్ మెజార్ న్యూస్:** కొత్తకోట మండలం మిరాసిపల్లి పల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. యాదవ సంఘం సభ్యులు ఉదయాన్నే శ్రీకృష్ణ గుడి దగ్గర పచ్చనీ తోరణాలతో పందిరి వేసి గుడిలో శ్రీకృష్ణ విగ్రహానికి పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి చిన్నారులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలతో అలరించారు. యాదవులు శ్రీకృష్ణ విగ్రహాన్ని, ఉట్లను ఊరిలో డోలు దరువులతో డబ్బు చప్పులతో నృత్యాలు చేసుకుంటూ యాదవ సంఘం యువకులు మహిళలు గ్రామ పెద్దలు చిన్నారులు శ్రీకృష్ణ పరమాత్ముని స్మరించుకుంటూ సకాలంలో వర్షాలు పడి పంటలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఊరువాడ కలియతిరిగి గుడి దగ్గరికి చేరుకొన్నారు. చివరకు యువకులు ఎంత ఉత్సాహంగా ఉట్లు కొట్టారు. శ్రీకృష్ణుని ఉట్లు కొట్టడాని చూడడానికి వచ్చిన అందరికీ తీర్థప్రసాదాలు పంపించడం జరిగింది. గత సంవత్సరంఉట్టి కొట్టిన వారికి మొదటి బహుమతిగా వెండి చైన్ బహుకరించడమైనది. ఈ నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెలివిళ్ళ ఈశ్వర్ యాదవ్, శ్రీనువాస్ యాదవ్,మూర్తి యాదవ్ రాఘవేంద్ర యాదవ్,శ్యామ్ యాదవ్ , అశోక్యాదవ్ గ్రామ యాదవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన

### - పూజలు నిర్వహిస్తున్న ధ్వజస్తంభదాత పందెం అలివేలు సుఖేందర్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా ఏదుల మండలం గుండ్యా వాల్యానాయక్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారము ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో గణపతి యంత్ర ప్రతిష్టాపన, శ్రీ రామలక్ష్మణసీతా ఆంజనేయస్వామి నవగ్రహాలు, నాభిశిల ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్టాపనలు మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జయాధిహెూమం పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు అర్చకులు పి. లక్ష్మీకాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో 11మంది పండితుల వేదమంత్రోచ్చరణల నడుమ ధ్వజస్తంభాన్ని ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా ప్రతిష్టింపజేశారు. ధ్వజస్తంభ దాత, ఏదుల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే మేఘారెడ్డి అనుచరులు పందెం అలివేలు సుఖేందర్ రెడ్డి, పందెం శ్రేష్ఠచందన్ రెడ్డి,పందెం శ్రీలక్ష్మీ జైపాల్ రెడ్డి, పందెం సుబ్బారెడ్డి కుటుంబీకులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం ధ్వజస్తంభ కుటుంబీకులను ఆలయ కమిటీ చైర్మన్ వెంకటస్వామి కర్లు, వైస్ చైర్మన్ తుకారం, తులసీరా మ్ తోపాటు కమిటీ సభ్యులు తాండ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో కుర్మారెడ్డి, శశికళ, దేవేందర్ రెడ్డి, యశోద, ప్రియాంక, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ జానకిరామ్ యాదవ్, బి. రామ్ రెడ్డి, ఏ. రామచంద్ర రెడ్డి, కే. పరశురాం, ఆర్ఎంపీ డాక్టర్ శేఖర్,ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్,గువ్వల హుస్సేన్,రాజాపూర్ కాటమొని రాము యాదవ్,మొగిలి రాజు, ఏ.బీచుపల్లి,జీవీన్ తాండ మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గోదాంల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదు

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: యూరియా నిల్వను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రైతులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన ఎరువులను అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐజా రోడ్డు కొండపల్లి సమీపంలో ఉన్న సి.ఐ.ఎల్. ప్రైవేట్ లిమిటెడ్ యూరియా గోడౌన్ ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా గోదాంల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు. గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు. వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా కోసం రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. యూరియా స్టాక్‌ను ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, మండల వ్యవసాయాధికారి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## పెడతెరిపి లేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## బిసీఐ శివ శంకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేని వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట సి ఐ. శివశంకర్ సూచించారు. జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఆదేశాల మేరకు సోమవారం నారాయ ణపేట మండలంలోని పేరపల్ల వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను ఎస్సై వెంకటే శ్వర్లు తో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా సిఐ పేరపల్ల గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వరద ఉధృతి పెరిగితే నారాయణపేటకు రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందని సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని సిఐ తెలిపా రు. నిరంతరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న బారి వర్షాలకు వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహంకొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండా లని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు, నదుల దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎవరైనా వరద నీటి లో చిక్కుకున్నా, ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24l7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 87126 70399 కు సమాచారంకు లేదా లోకల్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవస రంగా వాహనాలు, పాదచా రులు వెళ్లకుండా, అధికారుల సూచనలు పాటించాలని సిఐ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## వెల్టూర్ గ్రామంలో వర్ష ప్రభావంపై ముందస్తు చర్యలు
## - పరిశీలించిన ఆర్డీవో మాధవీలత



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో వర్షపు నీటి వరద ప్రభావం వల్ల రోడ్డుపై రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో మాధవీలత గారు పంచాయతీ కార్యదర్శికి సూచించారు. రోడ్డు మీద వరద నీరు ప్రవహించడం వల్ల సమస్యలు తలెత్తకుండా, మట్టి పోయించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ తో పాటు ఎమ్మార్వో ప్రమీల, పంచాయతీ సెక్రెటరీ ఉమా శేఖర్, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ గుండెమోని లింగమయ్య, మల్లయ్య, బాల్ రెడ్డి, గుద్దటి బాలరాజు, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో డిజే లకు అనుమతి లేదు
## జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్

**మక్తల్ మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలిపారు.



సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, బాణసంచా వాడకం పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను మక్తల్ లో నిషేధించడమైనదని ఉత్సాహ కమిటీ సభ్యులకు యస్ పి తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని యస్ పి,కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాలలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్ మాట్లాడుతూ మక్తల్ సర్కిల్ పరిధిలో అధిక శబ్దం వచ్చే డీజే సౌండ్ సిస్టంల వల్ల పెద్దవారికి ముఖ్యంగా వృద్ధులు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు, చిన్న పిల్లలకు, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి హానికరం కావడంతోపాటు శబ్ద కాలుష్య చట్టాల ఉల్లంఘన,సంప్రదాయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడానికి జిల్లాలో డీజే లను నిషేధిస్తున్నట్టు యస్ పి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, యస్ ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, యస్. యం నవీద్, మక్తల్ సర్కిల్ పరిధిలోని ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్, హిందూ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల నుంచి పంటల సంరక్షణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్

**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఖరీఫ్ పంటలకు నష్టం కలిగించే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో పంటల సంరక్షణకు రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ నాయక్ సూచనలు జారీ చేశారు. వరి పంట సంరక్షణ: అధిక వర్షాల వల్ల బ్యాక్టీరియా ఎండాకు తెగులు మరియు కాండం కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి ఎకరాకు 400 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్‌తో పాటు 60 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్‌ను పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, తెగులు లక్షణాలు కనిపిస్తే నత్రజని ఎరువుల వాడకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలి. పొలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువల ద్వారా నీటిని తొలగించాలి. సెప్టెంబర్‌లో వరి నాట్లు వేయడం మానుకోవాలని, బదులుగా మొక్కజొన్న, సజ్జలు, రాగులు, పెసర, వేరుశనగ వంటి పంటలను సాగు చేయాలని సలహా ఇచ్చారు. పత్తి పంట సంరక్షణ: పత్తి పంటలో నీరు నిల్వ ఉండకుండా కాలువల ద్వారా నీటిని తొలగించాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. వేరుకుళ్ళు తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 1 గ్రాము కార్బండాజిమ్ కలిపి మొక్కల మొదళ్ల వద్ద పిచికారీ చేయాలి. పిండినల్లి ఉధృతిని నివారించేందుకు లీటరు నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ పిచికారీ చేయాలి. మొక్కజొన్న సంరక్షణ: అధిక వర్షాల వల్ల 40-60 రోజుల వయసుగల మొక్కజొన్న పంటలో బ్యాక్టీరియా కాండం కుళ్ళు తెగులు ఆశించే ప్రమాదం ఉంది. దీనిని నివారించేందుకు ఎకరాకు 4 కిలోల 35% క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పొడిని పంట పుష్పించే ముందు సాళ్లలో వెదజల్లాలి. భాస్వరం లోపం కారణంగా మొక్కలు ఊదారంగులోకి మారితే, లీటరు నీటికి 20 గ్రాముల డీఏపీ లేదా 5 గ్రాముల 19:19:19 ద్రావణాన్ని పిచికారీ చేయాలి. పెసర, మినుము, కంది: పెసర, మినుము పంటల్లో పేనుబంక, లద్దెపురుగు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనికి లీటరు నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపి పిచికారీ చేయాలి. కంది పంటలో ఫైటాఫ్తోరా ఎండుతెగులు నివారణకు లీటరు నీటికి 2 గ్రాముల మెటాలాక్సిల్ పిచికారీ చేయాలి.



## గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరి రమేష్ బాబులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమయ్యారు. అక్కడినుండి బైకులతో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనీ బాలకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య, నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తదితరులు ఉన్నారు. ఆందోళనకు మద్దతు.....మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రేష్మా బేగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, జిల్లా నాయకులు రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.




## ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి

**- విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌కు ఇవ్వాలి**
**- ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూలు నడపడానికి అనుమతి ఇవ్వకూడదు**
**- అదనపు పనులు రద్దు చేయాలి**
**- అంగన్వాడి టీచర్స్ వెల్ఫేర్ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి**
**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్**

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య పైన రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనదిగా లేదని ఇది ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు కీలకపాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని, కుట్ర దాగి ఉందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ డిమాండ్ చేస్తూ సోమవారం అచ్చంపేట ఆర్డిఓ కార్యాలయంలోని ఏవో కి అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ అంగన్వాడీ యూనియన్ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా నాయకురాలు పార్వతమ్మలు మాట్లాడుతూ 2020 జూలై 29న కరోనాకాలంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది పూర్తిగా ఐసిడిఎస్ మరియు ప్రభుత్వ విద్యనే నిర్వీర్యం చేసే విధంగా ఉందని ప్రభుత్వ విద్యా స్థానంలో కార్పొరేట్లకు జోక్యం కల్పిస్తున్నదని, విద్యార్థులకు సైన్సు కాకుండా మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా ఈ విద్యా విధానంలో మార్పులు చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రమాదకరమైన చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, గత నాలుగు సంవత్సరాలు నుండి విద్యార్థి మరియు అంగన్వాడి సంఘాలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు నిరసనలు పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్న ఇలాంటి సమయంలో వీటిని పరిశీలించి పరిష్కారం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. కానీ ఈ అంశాలకు భిన్నంగా నూతన జాతీయ విధా విద్యా విధానం చట్టాన్ని ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్య ద్వారా రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయం చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. ఇది ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు పేద ప్రజలకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు. శ్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యాబోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఇవ్వాలని, విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ చెల్లించాలని, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదని అన్నారు. ఐసిడిఎస్ సంబంధంలేని బీఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బుసిరా అంగన్వాడి తదితరులు ఉన్నారు.

## మత్తడి దుంకుతున్న యన్మన్ గండ్ల చెరువు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల పెద్ద చెరువు సోమవారం తెల్లవారుజామున మత్తడి (అలుగు) దుంకడం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉప్పలపహాడ్ లో నేతాజీ వర్ధంతి



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఉప్పల పహాడ్ గ్రామ పాఠశాల ఆవరణలో సోమవారం యువజన నాయకులు కంకణాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నేతాజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో నిర్వహించిన మెగా సర్జికల్ క్యాంపులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

### నాగర్‌కర్నూల్ పేదల ఆరోగ్య దూత అభివర్ణిస్తున్న మండల ప్రజలు







**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన ఉచిత మెగా సర్జికల్ క్యాంపులో వందలాది మంది పేద ప్రజలు వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వనపర్తిలో హాస్పిటల్ నడుపుతున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ ప్రత్యేకంగా పాల్గొని పేద ప్రజలకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించారు. పేద ప్రజల ఆరోగ్యమే తన కర్తవ్యం అన్న ధృఢ నమ్మకంతో పేదల కోసం ఎప్పుడూ ముందుండే డాక్టర్ శ్రీనివాస్, సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి వనపర్తిలోని తన ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. అచ్చంపేటలో నిర్వహించిన ఈ క్యాంపులో కూడా తన సేవలను అంకితభావంతో అందించి, పేదల ఆత్మబంధువుగా నిలిచారు. నియోజకవర్గం మాత్రమే కాకుండా మొత్తం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే వంశీకృష్ణ అభినందించారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతి సంస్మరణ



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతి సంస్మరణ సోమవారం మండల కేంద్రంలోని గోశాల హనుమాన్ మందిరంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన భవచిత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసింహ గౌడ్, జగదీష్ గౌడ్, డాక్టర్ రఘు, శంకర్ గౌడ్, బాబా, ఖుర్షద్ సాబ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మ్నెట్కుర్ మోహన్ రెడ్డి, "దయాకర్ రెడ్డి గారు ప్రజాసేవలో ఎల్లప్పుడూ అగ్రగామి. సాధారణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు" అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ఘనంగా స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతి వేడుకలు





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి 72వ జయంతి వేడుకలను వారి తనయుడు కొత్తకోట సిద్ధార్థ రెడ్డి అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు నాయకులు పడమటి అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్తకోట దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దయాకర్ రెడ్డి తనయుడు సిద్ధార్థ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం గురుకుల పాఠశాలకు ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల కోరిక మేరకు ఆ పాఠశాలకు 30 ఫ్యాన్లు 30 ట్యూబ్ లైట్స్ వితరణగా ఇవ్వడం జరిగింది. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమమును స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి అభిమానులు కార్యకర్తలు నాయకులు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రవీందర్ వాడ్వట్, బలరాం రెడ్డి,సిద్ధార్థ రెడ్డి, రాకేష్, శ్రీనివాస్ రెడ్డి, కురుమయ్య గౌడ్, చెన్నయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, మోహన్ రెడ్డి, గుర్లపల్లి శేఖర్ రెడ్డి, ఎల్ల గౌడ్, నరసింహారెడ్డి, గుండప్ప, నరేందర్ రెడ్డి సంగంబండ, లక్ష్మీనారాయణ గౌడ్, సద్దాం హుస్సేన్, బాల్ రెడ్డి జక్లేర్, బాల్ రెడ్డి మక్తల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసి కమిషన్ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు..



**కోస్గి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ముదిరాజులను బీసీ డీ గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని జీవో 15 అమలు చేయాలని కోడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు కోరారు. సోమవారం సంఘం నాయకులు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ లో ముదిరాజ్‌లు అత్యధిక జనాభా కలిగి ఉన్న ఆర్థికంగా, సామజికంగా, వెనకబడి ఉన్నారని కమీషన్ ఛైర్మన్‌కు విన్నవించారు. బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి కావడం మా అదృష్టంగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముదిరాజ్‌లపట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు. బీసీ కమిషన్ చైర్మన్‌గా ప్రత్యేక చొరవ తీసుకోని కమిషన్ రిపోర్ట్ ప్రభుత్వానికి నివేదిక ఇస్తే ప్రభుత్వం బీసి-డి గ్రూపు నుండి బీసి-ఏ గ్రూపులోకి మార్చడానికి సిద్ధంగా ఉందని కమిషన్ ముందు ముదిరాజ్ నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్,కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ నాయకులు, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్, వెంకటయ్య, నర్సప్ప, బాలయ్య, సత్యపాల్, వెంకటయ్య, పోల్కంపల్లి మధుసూదన్, చెల్లాపురం హన్మంతు, పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ జయరాములు, నర్సిములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో ముదిరాజ్ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధుల మంజూరు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బిసి కాలనీలో ముదిరాజ్ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ గారు ముదిరాజ్ భవన నిర్మాణ పనులను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఆయన ప్రకటించారు. తదుపరి నిర్మాణ కార్యక్రమాలకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ గారి సహకారాన్ని కొనియాడుతూ, ముదిరాజ్ సంఘం తరపున ఆయనను పెద్దలు మరియు యువకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా ఆనంత రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్,ముదిరాజ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా నీలకంఠస్వామి ఉత్సవాలు






**కోస్గి మేజర్ న్యూస్:** కురిహిణి శెట్టి (జాంద్ర) సంఘం శ్రావణమాస ముగింపు ఉత్సవములు ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకం తో శ్రావణమాసం ముగింపు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. అఖండ భజన శ్రీ నీలకంఠస్వామికి అభిషేకము అనంతరం యెనుగుండ్ల బసన్న ఇంటి నుండి పల్లకి సేవ బ్యాండు మేళాలతో భజన సంకీర్తనలు మరియు కళాకారుల ఆటపాటలతో రామాలయం, మెయిన్ రోడ్, శివాజీ చౌరస్తా గుండా స్వామి వారిని నాగులబావి దగ్గరకు గంగా స్నానానికి తీసుకువచ్చారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ వారి సహకారంతో గుస్సాడీ నృత్యం, ఒగ్గు డోలు, ఘట్ట విన్యాసం, బోనాల కోలాటం మరియు డప్పు వాయిద్యాలు ద్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కురిహిని శెట్టి సంఘం నాయకులు ,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేతాజీకి ఘన నివాళి.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సుభాష్ యువజన సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభ్యులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జననం తప్ప మరణం లేని యోధుడు అని బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన జాతీయవాద నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. 1897 జూన్ 23 నా ఒడిస్సాలో జన్మించారు. 'నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వతంత్రం ఇస్తాను అని యువతను ఉత్తేజపరిచి 'ఆజాద్ హిందు' స్థాపించి బ్రిటిష్ వాళ్లకు చుక్కలు చూపించిన మహా యోధుడు అని 1945 ఆగస్టు 18న సుభాష్ చంద్రబోస్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయినప్పటికీ ఆయన మరణం ఇప్పటికీ మిస్టర్ గానే మిగిలిపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షుడు సొప్పరి వెంకటయ్య,సుభాష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సర్ధార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు



**పెబ్బేరు.మేజర్ న్యూస్ :** బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న గౌడ్ అని గౌడ సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా బ్లాకు అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక,రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఎస్ రామన్ గౌడ్,జి.వెంకటేశ్వర్ గౌడ్,రాఘవేందర్ గౌడ్,జి నరసింహ గౌడ్,జనార్ధన్ గౌడ్,మహేందర్ గౌడ్,బసవరాజ్ గౌడ్, రంగస్వామి గౌడ్,సురేందర్ గౌడ్,నీరుగంటి వెంకటేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రమేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్,మోహన్ గౌడ్,ఉమేష్ గౌడ్,శివశంకర్ గౌడ్,పి.వెంకటేశ్వర్ గౌడ్,శేఖర్ గౌడ్,కృష్ణ గౌడ్,రామన్ గౌడ్,వెంకటయ్య గౌడ్,సాయి గౌడ్,బత్తుల అనిల్ కుమార్ గౌడ్,గుండ్రాతి రాకేష్ గౌడ్,గుండ్రాతి బాలా గౌడ్,బాధగొని కళ్యాణ్ గౌడ్, అల్వాల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో వివేకానంద చౌరస్తాలో మండల గౌడ సంఘం అధ్యక్షులు వై పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండల గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహుజనుల సమక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు కోసం 50వేల రూపాయలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు మండల గౌడ సంఘం సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై .విద్యాసాగర్ గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీపీ మహేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, సంపత్ కుమార్, మండల గౌడ సంఘం నాయకులు వేముల రాములు గౌడ్, వై నరేందర్ గౌడ్, విక్రం తేజ్ గౌడ్, జగన్ గౌడ్, భరత్ గౌడ్, లక్కీ లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, వేముల బాల్ గౌడ్, వై రాజు గౌడ్, పారుపల్లి రాములు గౌడ్, తిరుపతి గౌడ్, వి .బాలు , ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల తొలిపొద్దు పాపన్న గౌడ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ,జయంతిని పురస్కరించుకొని మండల గౌడ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్ అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నరసింహులు, మాజీ సర్పంచ్ వెంకటయ్య యాదవ్, శేఖరయ్య, ప్రతాప్, గందు చెన్నయ్య, శ్రీను, ఆనంద్, నర్సింలు,రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్,రవి గౌడ్ సత్యం గౌడ్,కాటమయ్య గౌడ్, ప్రకాష్ మండల పరిధిలోని గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల హక్కుల సాధనకై పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ అన్నారు. సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతితులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ మొఘల్ రాజులను ఎదుర్కొని, అప్పుడు ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఇండియన్ రాబిన్ హుడ్ గా అభివర్ణించారు. ధనవంతులను దోచి పేద అణగారిన వర్గాలకు పంచిపెట్టారని గుర్తుచేసారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నేడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాలో శిథిలావస్తలో ఉన్న సర్వాయి పాపన్న కోటను అభివృద్ధి చేసేందుకు రూ. 4.7 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లా పేరు ను సర్వాయి పాపన్న పేరుగా మార్చారాలని ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి పట్టణంలో బి.సి వసతి గృహం అద్దె భవనాల్లో కొనసాగుతుందని, ప్రభుత్వం ద్వారా 1.5 ఎకరాల స్థలం కేటాయిస్తే మంచి వసతి గృహం నిర్మాణం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వనపర్తి గద్దర్ రాజారాం సర్వాయి పాపన్న గౌడ్ పై పాడిన పాట అందరిని ఆకర్షించింది. ఆర్డీఓ సుబ్రమణ్యం, బి.సి.సంక్షేమ శాఖ అధికారి పాండు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం అధ్యక్షుడు నర్సన్ గౌడ్ ఆధ్వర్యంలో బహుజన వీరుడు గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాయందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజన రమేష్ గౌడ్ మాట్లాడుతూ బహుజన ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సన్ గౌడ్ , మాజీ సర్పంచ్ ఆర్ వెంకటస్వామి, బహుజన్ రమేష్, నీరుగంటి వెంకటేష్ గౌడ్ మధుమోహన్ గౌడ్, మేఘనాథ్ గౌడ్, రాజు గౌడ్, పి వెంకటేశ్వర గౌడ్, ఆశన్న, ఎల్లా గౌడ్, ప్రభాకర్ గౌడ్, రాజా గౌడ్, బాలరాజు గౌడ్, రమేష్ గౌడ్,తదితరులు పాల్గొనడం జరిగినది.

## తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సోమవారం వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలను జరుపుకున్నారు. అందరి పేర్లు మా యొక్క మదిలో ఉన్నాయి దయచేసి అన్యథా భావించవద్దు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈరోజు వచ్చి పాపన్న వేడుకలను విజయవంతం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి అదనపు కలెక్టర్ గాంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ కొనసా గించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడు కలను జిల్లా వెనుకబడిన తర గతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజావాణి హాల్లో గల సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ అధికారి ఉమాపతి, డి. పి. ఆర్. ఓ. రషీద్, జడ్. పి. సి. ఈ. ఓ. శైలేష్, జిల్లా అధికారులు మరియు లక్ష్మణ్ గౌడ్ సెక్రెటరీ. శ్యాంసుందర్ గౌడ్ ఎక్స్ సెక్రెటరీ. ఎస్ వెంకటేష్ ఎక్స్ డైరెక్టర్. రవికుమార్ గౌడ్ భరత్ గౌడ్ ఆనంద్ గౌడ్ జి కృష్ణ గౌడ్ బాలచందర్ గౌడ్ రవి గౌడ్ జగదీష్ గౌడ్ ఆనంద్ గౌడ్ సాక్షి విలేఖరి ఆనంద్ గౌడ్ క్రాంతి గౌడ్ ఎస్ శ్రీనివాస్ గౌడ్ డి మోహన్,బి దామోదర్ గౌడ్ డి వెంకటేష్ బి బస్వరాజ్ గౌడ్ బాపనపల్లి నరసింహులు గౌడ్ లోకపల్లి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ ఎంపిటిసి జట్రం గోవర్ధన్ గౌడ్ టైలర్ రావిచోటి బాలకృష్ణ గౌడ్, జుట్ల సత్యనారాయణ గౌడ్, లంకల గోపాల్ గౌడ్, సూరి గౌడ్, జట్రం లక్ష్మణ్ గౌడ్, గోటూరు నర్సిములు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జట్ల రాఘవేందర్ గౌడ్ గౌడ్,జట్రం రాజేష్ గౌడ్, తుఫాన్ రవి, మహేందర్ గౌడ్, జుట్ల మహేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, అభిలాష్ గౌడ్, లంకల రాజు, సంఘం కుల బాంధవులు ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన పాపన్నను స్మరించుకున్న గౌడసోదరులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మెయిన్ బజార్ హనుమాన్ మందిర్ ప్రాంగణంలో గౌడ సోదరుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య గౌడ్, శంకర్ గౌడ్ మాట్లాడుతూ %-% మొగలుల దౌర్జన్యాలు, అగ్రవర్ణాల అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడే సర్దార్ పాపన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతా సంఘం పెద్దలు శంకర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, జగదీష్ గౌడ్, అశోక్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, ఉదయ్ గౌడ్, వీరన్న గౌడ్, చిన్న శంకర్ గౌడ్, శాంతు గౌడ్, నరహరి గౌడ్, నరసింహ గౌడ్, మోహన్ రెడ్డి, కుర్షిద్, యువకులు నరేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, నవీన్ గౌడ్, అనిల్ గౌడ్, నరేందర్ గౌడ్, రాహుఘణ గౌడ్, అజయ్ గౌడ్, భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలకపల్లి లో ఘనంగా సర్వాయి పాపన్న జన్మదినం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాపన్న గౌడ్ రాజ్యాధికారం కోసం బహుజనులను ఏకం చేసిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు, యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు, కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు ఎమ్ విజయ గౌడ్, తెలకపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మహేష్ గౌడ్, భాను ప్రకాష్ గౌడ్, లచ్చు గౌడ్, జనార్దన్ గౌడ్, బాబయ్య గౌడ్, రిషిక గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలుజై గౌడ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు జిల్లా అధ్యక్షుడు వెంకట్ స్వామి గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ అందరికీ ఆదర్శనీయుడని,ఆయన సేవలు మరువలేవని, వీరత్వంతో సమాజంలో బహుజనల సంఘటితం, అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి అని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గౌడ కులస్తులు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి జై గౌడ సంఘం మండలాధ్యక్షుడు యుగేందర్ గౌడ్,సత్యం గౌడ్, ప్రగతి గౌడ్ ,జ్యోతి, నాగరాజు, భాస్కర్ గౌడ్,రాజు ,రంజిత్ గౌడ్ గౌడ కులస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించిన జెడ్పి మాజీ చైర్పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ వద్ద ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన. జెడ్పి మాజీ చైర్పర్సన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత. మున్సిపల్ మాజీ చైర్మెన్ బి.ఎస్.కేశవ్. ఈ కార్యక్రమం లో వారితో పాటు గౌడ సంఘా ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలి ...

### పోలీస్ శాఖ ప్రజావాణిలో అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 16 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 16 ఫిర్యాదులు 06,భూ ఫిర్యాదులు 06, పరస్పర గొడవలు 04, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి.... పెండింగ్ లేకుండా చూసుకోవాలి....



**వనపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 15ఫిర్యాదులు ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ గాంగ్వార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదు లకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించా లని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ మరియు అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ను విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమ స్యలను పరిష్కరించా లని అదనపు కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. ఫిర్యాదు లపై చేపట్టిన చర్యలను వివ రిస్తూ అర్జీదారులకు సమాచా రం తెలియజేయాలని సూచించారు. జిల్లా అధికా రులు ప్రజావాణికీఅందరు హాజరకావాలని సూచించా రు.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి - ప్రజావాణికి 82 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. గురుకుల విద్యా సంస్థలు,హాస్టళ్లు తనిఖీ చేయాలి. రెసిడెన్షియల్ పాఠశాలలు,కె. జి. బి.వి.లు,సంక్షేమ హాస్టళ్లు మండల ప్రత్యేక అధికారులు,వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన వాటిని తనిఖీ చేసి "విద్యా ఐ"అప్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కల్లెక్టర్ వివిధ అంశాలపై సూచనలు చేశారు. మండల ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి. ఓ లు,ఈ అంశంపై ప్రతేక దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలు వర్షాలు పడుతున్నందున అనుసరించి మండల ప్రత్యేక అధికారులు, ఏం.పి.డి.ఓలు, తహాశీల్దార్లు, జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు మండలంలలో ప్రభుత్వ శాఖలు,పాత గృహాలు, కార్యాలయాలు శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటిని కూల్చి వేయాలని ఆదేశించారు. రోడ్లపై చెరువులు,కుంటలు నిండి రోడ్లు పై ప్రవహిస్తే బారికెడింగ్ పెట్టి ట్రాఫిక్ డైవర్ట్ చేయాలని, రోడ్లు, చెరువులు గండి పడిన తక్షణ మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, జడ్ పి సి.ఈ.ఓఓ వెంకట రెడ్డి,డి ఆర్.డి.ఓ నర్సింహులు, గృహ నిర్మాణ శాఖ పి డి.వైద్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ - పోలీస్ అధికారుల ముందస్తు జాగ్రత్త చర్యలు



**లింగాల,మేజర్ న్యూస్:** భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు. సోమవారం రాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధిక వర్షపాతాలు నమోదు అవుతున్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాగులు, చెక్ డ్యాములు కాల్వల వద్ద బార్కెట్లు వేసి రాకపోకలను నిలిపివేస్తూ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఎవరు చెట్ల కింద కరెంటు స్తంభాలకు దగ్గర ఉండవద్దని సూచించారు. వాతావరణ మార్పుల వలన అందరికీ విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున గోరువెచ్చని నీళ్లు తాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ వద్ద అప్రమత్తంగా ఉండాలని తడిచేతులతో వాటిని తాకరాదని ఆయన వెల్లడించారు. చెక్ డ్యాంలు చెరువులు, వాగుల వద్దకు వెళ్లరాదని అవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటకు రావద్దని సూచించారు. సాధారణ పరిస్థితులు నెలకొనేంతవరకు పోలీసులకు సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఒకవైపు వర్షాల గురించి సూచనలిస్తూనే ప్రజలకు సైబర్ క్రైమ్, సీసీ కెమెరాలపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవా రం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం లో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది ఫిర్యాదుదారులతో ఫిర్యాదులు అందుకున్నారు. గారితో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదు లపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయా లని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదా రులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబం ధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయా లని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించి న ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వ యంతో పనిచేసి త్వరితగ తిన కేసులను పరిష్కరించా లని అధికారులకు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చెరువ చేయడమే లక్ష్యంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధి తుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. బాధితుల యొక్క ఫిర్యాదులను ఆన్లైన్లో పొందు పరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పి తెలిపారు. ప్రజలు అత్యవసర సమ యంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ కర్ణాటకలో, ఆల్మట్టి ,నారాయణపూర్ జలాశయాల నుంచి గేట్లు ఎత్తి దిగువ కృష్ణ నదికి నీటిని విడుదల చేయటం వలన మండలంలోని కృష్ణ నది పరివాహక ప్రాంతాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఓ ప్రకటనలో ఎస్సై ఎస్ఎం.నవీద్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎగువ నుంచి నదికి భారీగా వరద వచ్చిచేరడంతో నది తీరా ప్రాంతాల ప్రజలు ఎవ్వరు కూడా నది వైపు వెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా పుట్టిల ద్వారా నదిలో ఎవరు ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడవద్దని, నది ప్రవాహం అధికంగా ఉందన్ని ఎస్సై హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ఎవ్వరూ కూడా ఆందోళన చెందకుండా అత్యవసర సమయంలో సంబంధిత రెవెన్యూ అధికారులు,పోలీస్ అధికారులకు, లేదా డయాల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించి సహాయం పొందాలన్ని ఎస్సై నవీద్ తెలిపారు.

## బహుజన నాయకుడు పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ.. "సర్దార్ సర్వాయి పాపన్న సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయమైనవి. కుల, మత వర్గాల తేడా లేకుండా సమాన న్యాయం సాధ్యమని 17వ శతాబ్దంలోనే బహుజన సమాజానికి బోధించిన తొలి బహుజన రాజు ఆయనే. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయాన్ని అమలు చేసిన గొప్ప విప్లవకారుడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్, రాజు, నరేష్, అనసూయ, లక్ష్మి, బాలరాజు, అనంతమ్మ, ఎల్లమ్మ, చరణ్, శరత్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పాలమూరు మేజర్ న్యూస్:** ఎస్వీఎస్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ సౌజన్యంతో ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం డివిటిపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలు తరలివచ్చారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి, గుండె, కాలేయం, మధుమేహం, దంత,మోకాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులకు మందులు అందజేశారు. ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల తిరుపతిరెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు వివిధ పార్టీల నాయకులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాల్గొని తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, ఆస్పత్రి వైద్యులు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న 3వ విడత మెగాసర్జికల్ క్యాంప్

### - ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా సర్జికల్ క్యాంపు విజయవంతంగా కొనసాగుతోంది అందులో భాగంగా సోమవారం క్యాంపు లో 30 మందికి ఆపరేషన్లు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఆగస్టు చివరివరకు మెగాసర్జికల్ క్యాంపు కొనసాగుతుందని, అచ్చంపేట నల్లమల్ల ప్రాంత ప్రజలు ఇంకా ఎవరైనా పేర్లు నమోదు చేసుకొని వారు ఉంటే నమోదు చేసుకొని ఈ యొక్క మెగా సర్జికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఈ సర్జికల్ క్యాంపులో సూపర్ ప్రభు, వనపర్తి డిఎంహెచ్ఓ శ్రీనివాస్, డిసి హెచ్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ థియేటర్ అసిస్టెంట్లు కూన గోవర్ధన్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ని వెళ్ళే దారిలో రాకపోకలను నిలిపివేయండి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు పై పారుతున్న వరద నీటి ఉధృతి తగ్గే వరకు ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం మక్తల్ మండలంలోని కర్ని గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టుపై పారుతున్న వరద నీటి ప్రవాహాన్ని ఆమె పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో కర్ని గ్రామానికి ఎగువ ప్రాంతంలో ఉన్న టేకుల పల్లి, రుద్రసముద్రం, గొల్లపల్లి గ్రామాల చెరువులు నిండి అలుగు పడుతున్నాయని, ఆయా చెరువుల అలుగు నీరు కర్ని గ్రామ కల్వర్టుపైకి చేరి మోకాళ్ళ లోతు వరకు ఉధృతంగా పారుతోందని, ఇలాంటి సమయంలో అటు వైపు ఉన్న గ్రామాల ప్రజలు ఇటు (మక్తల్) వైపు రావడం ప్రమాదకరమని కలెక్టర్ తెలిపారు.కల్వర్టుకు రెండు వైపుల సిబ్బందిని ఉంచి ప్రజల రాకపోకలను నిలిపి వేయాలని ఎంపీడీఓ రమేష్ ను ఆదేశించారు. విద్యార్థులు, వృద్ధులు వాగు దాటే ప్రయత్నం చేస్తుంటారని ఎట్టి పరిస్థితుల్లో అలా జరగడానికి వీల్లేదని ఆమె తేల్చి చెప్పారు. అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్ లకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఉన్నారు.

## అలుగును పరిశీలించిన తహసీల్దార్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రారం చెరువు అలుగును తహసిల్దార్ శ్రీనివాస్, ఏఈ అనిల్ సాగర్ లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండల పరిధిలో గల పలు చెరువులు అలుగులు పారుతున్నాయని, ప్రజలు, మత్స్యకారులు, చిన్నపిల్లలు అలుగుల దగ్గరికి వెళ్లి ప్రమాదాలకు గురికావొద్దని, జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

## మక్తల్ మినీ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్



**మక్తల్ మేజర్న్యూస్:** పట్టణకేంద్రంలో అధునాతనంగా స్టేడియాన్ని నిర్మించేందుకు క్రీడలశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మక్తల్ మినీ స్టేడియాన్ని పరిశీలించారు. నూతన మినీ స్టేడియం నిర్మాణం కోసం ఎన్ని ఎకరాల స్థలం అవసరం ? ప్రస్తుతం మైదానం ఎన్ని ఎకరాలలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు.నూతన మినీ స్టేడియం మ్యాప్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతమున్న స్టేడియం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం భవనాలను తొలగించే విషయమై ఆమె అధికారులతో చర్చించారు.మైదానంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనాలను కలెక్టర్ వర్షంలోనే పరిశీలించారు. జూనియర్ కళాశాలకు సంబంధించిన ఒక భవనం శిథిలావస్థకు చేరిందని, మరో భవనం బాగుందని డీవైఎస్ఓ వెంకటేష్ కలెక్టర్ కు తెలపగా భవనాలను ఆమె చూశారు. జూనియర్ కళాశాల లో మొత్తం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా 500 మంది విద్యార్థులు చదువుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. కొత్తగా కళాశాలలో ఎలాంటి నిర్మాణ పనులు చేయించవద్దని ప్రిన్సిపల్ కు ఆమె తెలిపారు.జూనియర్,డిగ్రీ కళాశాలలను ప్రైవేట్ భవనాలకు షిఫ్ట్ చేయాల్సి వస్తుందని కలెక్టర్ సూచించడంతో జూనియర్ కళాశాలను సమీపంలోనే ఉన్న ఓ ప్రైవేట్ భవనంలోకి షిఫ్ట్ చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినట్లు డీ వై ఎస్ ఓ కలెక్టర్ కు తెలిపారు.అలాగే డిగ్రీ కళాశాల ను కూడా ప్రైవేట్ భవనంలోకి మార్చాల్సి వస్తుందని అందుకు అనుకూలమైన భవనాన్ని చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మైదానంలో ఉన్న ఇండోర్ స్టేడియాన్ని కూడా ఆమె పరిశీలించారు. నూతన మినీ స్టేడియం నిర్మాణానికి ఉన్నత విద్యా శాఖ, క్రీడా శాఖ ఉన్నతాధికారుల సమన్వయం అవసరమని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్ శంకర్, పీ ఆర్ డీఈ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా సరఫరా సమస్య లేకుండా చూడాలి

### - రోజువారీ యూరియా నిల్వలపై అధికారుల పటిష్ట పర్యవేక్షణ ఉండాలి
### - అధిక ధరలకు విక్రయించే డీలర్లపై చర్యలు తీసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్నిజిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రైతాంగానికి ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా, ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు కృషి చేయాలని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హెూల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్పై కేసులు నమోదు చేయాలపి అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా, కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, %ణాూ్రా, మీూ్రా%, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా అధికారులు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. ప్రస్తుతం రైతుల కోసంకొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. యూరియా సరఫరా పంటవేసిన ప్రతి రైతుకు చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, డీలర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లు ఖాతాలో జమ



**పెబ్బేరు. మేజర్న్యూస్:** పెబ్బేరు మండల కేంద్రంలోని రంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు దాది భారతమ్మ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రభుత్వం తరఫున మంజూరైన మొదటి ఇందిరమ్మ ఇంటి బిల్లు లక్ష రూపాయలు తమ ఖాతాలో సోమవారం జమ అయినందున ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు రాజేశ్వరి మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇల్లు మంజూరు చేయాలంటూ ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఇందిరమ్మ ఇంటి పట్టా సర్టిఫికెట్,ను నాకు పిలిచి అందజేశారని,ఇందిరమ్మ రాజ్యంలో నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లు నిర్మించుకుంటున్న తనకి మొదటి 1 లక్ష రూపాయల బిల్లును తన ఖాతాలో వేసినందున తనకెంతో ఆనందంగా ఉందని ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి, రంగాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్గల్, ఖిల్లఘణపురం,
నాగర్కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757